కథానిక :

# దొంగసొమ్ము

## శ్రీ గోళ్ళమూడి లక్ష్మీనారాయణ

మర్నాడు ఉగాది. సుబ్బయ్య కొట్టు కిటకిటలాడుతున్నది. అందరికీ అన్ని వస్తువులూ అందిస్తూ, ఎవ్వరి మనసూ నొచ్చకుండా 'అష్టావధానం' చేస్తున్నాడు సుబ్బయ్య.

ఈ 'అష్టావధానం' వల్లే, సుబ్బయ్య ఇన్ని సంవత్సరాలనించీ రెండు కాళ్ళ మీద నిలబడి, చిల్లరకొట్టు ద్వారా రెండు చేతులా ఆర్జిస్తున్నాడు. నేను ఉద్యోగరీత్యా ఈ ఊళ్ళో కాలిడినప్పటి నించీ,—సుబ్బయ్య, అతని దుకాణమంటే అందరికీ అభిమానం కలిగేటట్లు చేసుకోవటం గమనిస్తున్నా.

సుబ్బయ్య పుట్టు పూర్వోత్తరాలసంగతయితే మటుకు ఎవ్వరూ అంతగా పట్టించుకోలేదు కాని; అతని వ్యాపార వ్యవహారనిపుణత అందరికీ తెలిసిందే.

ఏ సందర్భంలోనైనా సుబ్బయ్య ముఖంలో కార్యదీక్ష ప్రస్ఫుట మౌతుంది.

—"కోటి రత్నం, ఆ బెల్లం కట్ట ఇట్లా అందుకో! చూస్తావేం, వెంకయ్యా! అట్లా జార్లబడి నిల్చుంటావేం, పేరంటపు ముత్తయిదువలా"—ఇలా చాకచక్యం చూపిస్తూ చకచకా ఒక్కొక్కరినీ పంపిస్తున్నాడు.

పన్నెండేళ్ల కుర్రాడొకడు జనం మధ్యలో ఇరుక్కొని, అలా ముందలికి రాక, వెనక్కి వెళ్ళకా, 'చింత పండు అరవీశె, బెల్లం సవాశేరు' అని మెల్లిగా అంటున్నాడు.

సుబ్బయ్య ఆ రెండూ కట్టి 'ఇదిగో' అని గుంపు పైకుకు చేయి బాపి గుమాస్తాలతో ఏదో అంటున్నాడు.

ఆ రెండూ చక్కా పుచ్చుకొని నిమిషం పస్తాయించి అటూ యిటూ చూసి మెల్లిగా జారుకున్నాడా కుర్రాడు.

గుమాస్తా కోటిరత్నం 'చింత పండూ, బెల్లం తీసుకున్న కుర్రాడు డబ్బిచ్చాడా?' అని హెచ్చరించాడు సుబ్బయ్యను. "ఇవ్వ లేదల్లే ఉందే" అన్నాను నేను.

'పోనీలే' అని చిన్నగా అంటూ కోటి రత్నానికి కనుసైగ చేశాడు సుబ్బయ్య. ఆశ్చర్య పోయాను.

"ఏమిటి సుబ్బయ్యా! వింతగా ఉందే!" అన్నాను. అదిరిపోయి, నా వంక తేరిపార చూసి 'అఁ. ఏమీ లేదండీ!' అని నసిగాడు;—నేను ఆవలిస్తే వేగులు లెక్కపెట్టేవాణ్ణనే ఉద్దేశం కలిగిన సుబ్బయ్య.

"అఁ. ఏదో ఉందిలే! చెప్పాల్సిందే." అన్నాను.

"రేపు సాయంకాలం" అని నవ్వాడు.

* * * * *

పైరుగాలి గిలిగింతలు పెట్టతోంది. రమ్మని ఆహ్వానిస్తున్నది ప్రకృతి సౌందర్యానికి పరవశంతో పాడుతున్న పిల్లగాలి తరంగాలకు అటూ ఇటూ వయ్యారంగా పైరుచేలు తలలాడిస్తున్నాయి. కూచోమని తిలలూపాయి జొన్నదంట్లు.

* * *

"సుబ్బయ్యా! ఎందు కలా దొంగతనాన్ని చూసీచూడనట్లు ప్రోత్సహిస్తావో, చెప్పు!" అంటూ పెద్ద జొన్నాకును నడిమికి రెండు ముక్కలు చేశాను.

"చూశారూ, ఆ జొన్నాకు రెండు ముక్కలూ ఇహ అతకవు. కాని, ఆ రెండూ ఒకటే ఆకు........" చెప్పటం మొదలు పెట్టాడు. వేదాంతమే మొదనుకున్నా.

"అట్లాంటిదే నా జీవితమున్నూ. అతుకువడని రెండు భాగాలు. ఈ రెండు భాగాలకు ఎంతో భేదం. రెంటికీ ఏ కోశానా సామ్యత లేదు. ఒక వాతావరణంలోనిది మొదటిది. రెండోది మీరు చూస్తున్నది.

"ఈ రెంటికీ మధ్య అత్యంత విశాలమైన అగాధం దీనికి వంతెన, సముద్రానికి సేతువు లాంటిది. సముద్రానికి సేతువు నిర్మించబడ్డ రెండవ భాగంలో ఉంటున్నా. ఎట్లా చేశానో నన్నడగబోకండి. అదొక చిన్న పిల్లల కథలోని వింతల్లాంటిది. ఇహ మిమ్మల్ని అసలు కథలోనికి తీసుకువస్తా......"

"సంతోషం' అన్నా. మనసును కేంద్రీకరించా.

"సమ్మె జరుగుతోంది వారం రోజుల్నుంచీ. మర్నాడు సమ్మె సమాప్తి అని లాగుడు బండ్ల సంఘ పెద్దలకు పార్టీ నాయకులు ఆదేశమిచ్చారు. సమ్మెకు అంటే ఆ సందర్భంలో నేను వ్యతిరేకుణ్ణి. బేరను నించి గూడ్సు షెడ్డుకు పొగాకు బేళ్ళు తీసుకు వెళ్ళాలి కూలీ ఎక్కువ చేయాలని అన్నారు. బేరను యజమాని కొత్తగా దెబ్బ తిన్నాడు. మళ్ళా ఎగుమతి చేస్తున్నాడు. వాళ్ళు ఆ సమయాన్ని ఎందుకుపయోగించదలచారంటే 'వర్తకుడు ఇబ్బందిలో ఉన్నాడు. ఇప్పుడు వత్తిడి చేస్తే మెత్తబడతాడని.' 'మీ మాట చచ్చిన పాముని చితగ్గొట్టినట్టుంది. రేపు లాభం వచ్చినప్పుడు మన మడగటం బాగుంటుంది' అన్నాను నేను. నా మాట బాగుందన్నవాళ్ళు అంత మందిలో పదిమంది! వాళ్ళూ, నేనూ ఏ పార్టీలో లేము. అంచేత, సమ్మెరోజుల్లో అవసరమయితే మాకు డబ్బివరు. మా మాట నీటి మూటయింది, సముద్రం చారెడు తీపి నీళ్ళతో తియ్యబడుతుందా!

"మొదటి నించీకూడా ఒక చేత్తో రాబట్టి, మరో చేత్తో విడిచేరకాన్ని. రోజుకు రెండు రూపాయలు ఎటుపోయి, ఎటు వచ్చినా వచ్చేది. అందులో రూపాయి భార్యచేతిలో పెట్టేవాణ్ణి. ఇహ అడిగే భారం దీనిది. అర్థ కల్లు పాకకి. మరో అర్థ పై ఖర్చుకి. సమ్మె చేస్తారని కాస్త కూడబెట్టా కాని అది కర్పూరంలా హరించి పోయింది.

"ఆ రోజు శుక్రవారం. శుక్రవారం నాడు తాగందే జీవితమే లేదని నిశ్చాభావం. డబ్బు కావాలని భార్య నడిగితే 'రూపాయలు కాస్తుండయిసే' అని దెప్పిందది. డబ్బుల ముంత తెప్పించి చూశానుకాని అది ఖాళీ. 'మరెట్లాగే' అని జాలి చూపులు చూశా. నేను తాగటానికి అది ఎప్పుడూ అభ్యంతర పెట్టలేదు. కారణం నేనెంత తాగినా గందరగోళ మనేదిలేదు.

"మకిలి పట్టిన మట్టెలు తెచ్చి ఇచ్చింది.

"'ఏదయే?' అన్నా 'ఏదయయితేనేం' అని మసిమసినవ్వులు నవ్వి 'కిట్టయ్యగారి భారియ ఎప్పుడూ ఇచ్చింది తలంటి పోసుకుంటూ ఇయ్యాళ ఇప్పింది..... ' అంది.

"కల్లు పాకకి నిమిషాలమీద చేరుకున్నాను.

"వెంగప్ప మహోత్సాహంగా అందరితో పరాచకాలాడుతూ ముంతలందిస్తున్నాడు. నేను రావటం ఎవ్వరూ అంతగా పట్టించుకోలేదని అనుకున్నాను.

"వెంగప్పపక్కకి చేరి, ఎవ్వరూ లేని సమయం కనిపెట్టి 'ఎంగప్పా! సమ్మె నేస్తుండాం. డబ్బులేవు. ఇయిగో, ఇయి తీసుకో. నాకో రెండు ముంతలు ఇచ్చి, ఓ అరద 'ఇయ్' అని మట్టెలు తీసి వాడిచేతిలో పెట్టాడు. కోరచూపులు చూసి మట్టెలు బొడ్లో దోపి 'ఏసవీ?' అన్నాడు. పావలా చేతిలో పెట్టాడు. 'పోనీలే; మంచి సరుకు' అన్నాను. 'ఊఁ' అని మొరిగాడు. 'ఎంగప్ప మారాడే' అనుకుంటూ అటు ఇటూ దిక్కులు చూశాను. నాకు వెంగప్ప సంగతి బాగా ఎరుక. వాడి దగ్గిర రకాలుంటాయి. అపుడే గీసిం దొకటి, రెండోది పులిసింది, మూడోది బొత్తిగా తీర్థమే.

"నేను దిక్కులు చూడటం గమనించి, మూడోదాంట్లోంచి ఒక ముంత తీసి ఇచ్చాడు. ఒక్కగుక్కెడు తీశా. కనిపెట్టాను. 'ఏఁటి; ఎంగప్పా ఎండి ఇచ్చావని నీళ్ళిచ్చావేఁ!' అని పాడిచా. 'అంతే, అంతే నీళ్ళేటి! నీ ఇట్టమయితేసే' ఏమిటో కొత్తవాడికి చెప్పినట్టు చెప్పాడు.

"'సరేకాని' అనుకున్నాను—'నీజాట్టు నా చేతికి చిక్కకపోదులే. ఇంతకీ ఎదవ ఎంగప్పగాడిక్కూడా లోకువయ్యాను—దొంగ సొమ్మట్లు కొనేస్తే' ఒళ్ళంతా మండినట్లయి, పాకలోంచి పరుగెత్తుకొచ్చా.

"ఇహ, నేను తరవాత ఎప్పుడూ వెళ్ళేది సంగి. అర్థణా ఖిల్లీ వేశాను. ఏడయింది. 'ఇపుడేటి సంగికాడికి' అనుకొని సినిమాకు వెళ్లాను.

"సినిమా అయిసాక సంగి దగ్గిరి కెళ్ళే సరికి, సరిగ్గా జేబులో అర్థణా ఉంది. డబ్బులేకపోతే సంగి ఏమంటుందో! అని బిక్కుబిక్కు మంటూనే తడిక నెట్టాను. మూసివేసి ఉంది. చూరలోంచి చూస్తే ఆ మూదం నెమ్మె లేదు. 'సంగే, సంగే!' అని మెల్లిగా తడికను ఊగిస లాడించాను.

"'ఎవరోఁనె; ఏఁటా అడావుడి, వత్తుంటే' అని బయటికి వచ్చి నన్ను గుర్తు పట్టి 'హోన్, నీవఁటే. ఈ యాళ ఈ ల్లేదే; తల పగిలి పోతుందాది. కాఫీ తెచ్చి పెట్టా!' అంది.

"'డబ్బులేవే' అన్నాను. 'నిక్కమానోడా! డబ్బులేకుండానే వొచ్చావ్! ఫో, ఫో చనల్లా' అని చటుక్కున తడిక బిగించింది నా ఆశ్చర్యానికి అంతులేక పోయింది. ఎంత అవమానం మొగాన పూసిందిరా సంగి అనుకొన్నాను.

"'హసి నీ దుంప దెంచగదే! తలనొప్పా! హాన్నీ దొంగ ఏసాలు ఇంతకీ దొంగ సొమ్ము టుకు రావటమే వచ్చిందే. ఎదవ పాపిష్టిది. చెమటోడ్చింది అణా అయినా బాగన్ను దొంగ సొమ్మయితే ఇంతే ఆగచాట్లు. అందరికీ అలుసే. ఎదవ ఎంగప్పకీ అలుసే...........' ఇట్లా నా ఆలోచనలు పోయినాయి.

"ఇంటికి వచ్చి పడుకున్నాను.

2

"బారెడు పొద్దెక్కింది. సూర్యుడికి కావాలన్నా చీకటి లేదు.

"'పొద్దు ఎక్కుతుండాది అట్టా ఉడుంలాగా ఇఁలించుకు పడుంటే డొక్క మాడద్ది. లేహ్ అఁహే' అంది అది.

"లేచి, చకచకా బండ్ల బజారుకు వెళ్లాను. కాని అక్కడ ఒక్క బండీ లేదు.

"పరుగున బేరనుకు వెళ్లాను. ఆఖరు బండికి పోలు ఎత్తుతున్నాడు.

"'వొచ్చాడయోఁ దొరయ్యగోరు!' అన్నాడ నాగడు. 'నన్నా నేరే యనీయరా' అని వీరాయ్ ప్రక్క మూలపట్టుకున్నా. 'అరేయ్! అణ్ణి దరిజేరనీమకు. వొర్రి దొంగనాయాలు' అన్నాడు నాగడు. అంతా నవ్వుతూంటే, నన్ను ప్రక్కకి తోశాడు వీరాయ్.

"చరణం పాడుతూ కదలాయి చక్రాలు.

"తలవాల్చి వెనక్కి నడవటం మొదలు పెట్టాను.

"'దొంగనాయాలట! అడు మహా పచ్చిత్తు. ఆ డెన్నిమాట్లు సేయలేదూ? నిన్న పాకలో నూనినట్టున్నాడు నాజఁమలో ఇదే మొదటి మాలెం. అసలు నాకిట్టలేదు దొంగతనమంటే. పైసాలేక, నాలిక పీక్కుపోనే...'

"'ఏ, మడిసీ, బడీ' అంటూ గంటవాయినూ రిక్షావాడు హెచ్చరించాడునన్ను.

"'రిక్షాలాగితేనో...' అనీ ఆలోచన తటాలున తట్టింది. గంజి దొరక్క పోతుందా అని రిక్షాబండ్ల దొడ్డికి వెళ్ళాను. అదృష్టవశాత్తు మంచి బండి ఒకటి మిగిలింది. దొడ్డి యజమాని రెడ్డి నాకు పూర్వపరిచితుడే. అంచేత అనుమానించకుండా వెంటనే బాడుక్కి ఇచ్చాడు.

"సాయంకాలం వరకు లాగాన బండి. బొడ్లోకి రెండు రూపాయలు జేరాయి.

"ఆసామి ఒకడు ఎక్కాడు.

"బ్రాంది హోటలు దగ్గిర దిగాడు.

"పావలా చేతిలో పెట్టాడు.

"పావలావంక హోటలువంకొసాలో చరగా చూశాను.——'కుక్క కాటుకి చెప్పు దెబ్బ' అన్నారు. వెంగప్ప మొగాన బ్రాందీ తాగాలనుకున్నాను.

"బండి లాగుతుంటే చక్రాలు హితోపదేశం చేశాయి.——'సిగ్గులేనోడా! నాగడు 'దొంగనాయాలు' అంటే ఊరుకుంటావేం? ఆళ్ళతో తిరగమాకు. నే సున్నాగా. నన్ను సరిగా నూడు.——' అని ఏదో ఏదో.

3

"రోజాకి రెండు రూపాయలు మిగుసు. చొప్పున ఇరవై రోజులు రిక్షా బండి లాగాలు లాగుడు బండ్లవాళ్లు పలకరించేవాళ్ళు అప్పుడప్పుడు. అయితే నేను ముభావంగా ఉండేవాణ్ణి. వాళ్లకు మాత్రం మొగం చెల్లుతుందా?

"నేను మొండివాణ్ణి ఏదనుకుంటే అది. పాతిక రూపాయలుదాకా నిలవచేశాను.

"నేను పూర్వం చూసిన బ్రాందీ షాపు చేరుకున్నాను. అడుగు లోపల పెట్టాను. మెడపై చేయి పడ్డది. బంట్రోతు! జేబు గలగల లాడించాను. 'చూసాంలేవోయ్! ఈ రోసాలు. ఏఁవీ, పదపద!' అన్నాడు. అపాదమస్తకం నవ్వుతూ చూశాడు. నాదుస్తులు చూసుకున్నాను. మకిలి పెట్టి, చెమట పట్టిలం వేసిన చిరిగిన పంచె, చొక్కా. 'ఫీ' అనుకొని వెనక్కి తిరిగాను.

"దోవలో ఆలోచన...మంచి గుడ్డలుండాలి. లేనిది అడు గెట్టనివ్వరు. గుడ్డలు సుమారైనవి ఉండాలంటే పదిహేను రూపాయలు కావాలి. పాతిక్కి, గుడ్డలు, బ్రాందీ ఎట్లా వస్తాయి?——బుర్ర బండబారింది. ఖిల్లీ కొట్టుకు చేరుకున్నా.

"నోటి దాకా వచ్చింది 'రాజమహలు' అని. పాతిక రూపాయలు జేబులో గలగల మంటుంటే ఓడీ దేమిటనుకొని 'కత్తిర మార్కు సిగిరెట్టు' అని అణా ఇచ్చా. సిగిరెట్ ఇచ్చి అర్ధణా చేతిలో పెట్టాడు.

"ఎబ్బ! ఎంత లాభాలో!

"కొట్టు పెట్టే—

"డబ్బు?

"పెట్టుబడి ఎంతవుతుందని అడిగాను. పాపం, షావుకారుకు ఎక్కడున్నాడోకాని, కనీసం ఇరవై కావాలన్నాడు.

"'ఇంకేం—'

4

"చౌకులో ఖిల్లీకొట్టు వెలిసింది. పిల్లలదగ్గర్నించీ, పెద్దవాళ్లవరకూ కావలసినవన్నీ సమకూర్చాను.

"చుట్టూ ఉన్న వర్తకులను మంచి చేసుకున్నా.

"నోరు మంచిదైతే నోటికి నాలుగు మెతుకులు దొరక్క పోతయా? నాలుగు దినాల్లోనే, నలుగురి నోళ్ళల్లోను నలిగింది 'సుబ్బయ్య ఖిల్లీకొట్టు' అని. రోజుకి రెండు రూపాయలవరకూ వచ్చేది లాభం. లాగుడు బండి నాధారం చేసుకొని ఉండంగా అప్పుడూ వచ్చేదే కానీ;—ఒళ్లంతా చితగ్గొట్టినట్లయ్యేది. నరాలన్నీ ముద్దయినట్లనిపించేది. ఆ బాధ మరచి పోవటానికి తాగు డలవాటు చేసుకున్నాను. అంచేత సంపాదన సమానమైనా ఖిల్లీకొట్టు మీద నిలవెక్కువుండేది.

"ఒకనాడు పత్రికల ఏజంటు ఒకాయన వచ్చి కమీషనుమీద పత్రికలమ్మమని కొన్ని పత్రికలిచ్చి వెళ్లాడు.

"కొట్లో పత్రికలు అమ్మటంతోబాటు చదవటం కూడా సాగించుమా ఏపత్రికలో చూసినా మద్యపాన నిషేధంమీద ఏదో వ్యాసం ఉంటూండేది. ధననష్టమనీ, ఆరోగ్యనష్టమనీ,—అనుభవంలో చవిచూశానుకాబట్టి తొందరగా బుర్రకెక్కేవి. నాకు తెలురాలు వచ్చా అని మీరు అనుమానిస్తున్నారుకదూ! ఆరు క్లాసులవరకూ చదివాను నేను. మా అమ్మ ఎక్కడైనా గుమాస్తాగా చేరమంది కాని మా నాన్న 'నాకొడుకు రెక్కల్ల అమ్ముకొని బతకనన్నా బతుకుతాడుకాని ఒకడి మోచేతినీళ్ళు తాగనీయ' నని మొండిపట్టు పట్టి ఆయన వృత్తిలోనే వేయించాడు. పత్రికలు చదువుతున్నకొద్దీ, ఒత్తి పెట్టి వుంచిన బుద్ధి వికసించటం మొదలు పెట్టింది.

(17 వ పేజీ చూడుడు)


## నెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్సా తెల్లని, రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమైయుండిన రూ2-8-0; మధ్యరకమైయుండిన రూ 3-8-0; పూర్తిగాయుండిన 5-0-0.

గమనింపు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

**Kesh Ranjan Aushadhalaya,**
**M. 63 P. O Ranigani (Burdwan.)**

ఖులాసా కబురు

# 'సినిమాలంటే పెద్దలకు అలుసు'

శ్రీ జి. యస్. సూరి

సంఘంలో కనబడే అవకతవకలకు, దురాగతాలకు, అవినీతికి ఏదో ఒకటి మూలకారణమని సమర్థించటం పెద్దవాళ్ల లక్షణం. సాధారణంగా జనబాహుళ్యాన్ని ఏది అధికంగా ఆకర్షిస్తుందో అది వీరిదూషణకు తప్పక గురి అవుతుంది. లోకంలో జరిగే ప్రతిసంఘటనా అందుకు ఫలితమే నంటారు. ఇంతలో ప్రజలదృష్టి మరో వైపుకు ప్రసరిస్తుంది ఏకొత్తవిషయాన్నో చూసి నలుగురూ మోజుపడతారు. వెంటనే పెద్దలనిపించుకుంటున్నవాళ్లు లోకంలోని లోపాలన్నిటిని దీనికి అంటగట్టి బహిష్కరిస్తారు. ఈపరిణామానికి అంతూపంతూ వుండదు.

కొంతకాలం క్రిందటివరకు ఇంగ్లీషు చదువు ఈ స్థానాన్ని అలంకరించి ఉండేది. ఇంగ్లీషు చదువుకున్నవాడికి నీతినియమాలు నశించిపోతాయనేవాళ్లు. భావాలు, ప్రవర్తన పెడదారిని పట్టిపోతాయన్నారు. వర్ణసంకరానికి, మహాపాతకాలకు ఆ చదువు దారితీసుందన్నారు. అందులో ముఖ్యంగా భారతీయస్త్రీలకు ఇది బొత్తిగా తగదన్నారు. వాళ్ల తత్వాలకు ఎంతమాత్రమూ పడక పూర్తిగా ఫిరాయిస్తుందన్నారు. జాతి భ్రష్టతకు ఇదే కారణమన్నారు. ఎవడేమి నేరం చేసినా ఈ నడమంత్రపు ఇంగ్లీషు చదువే అందుకు హేతువు అన్నారు. అయితే ఇంగ్లీషు చదవకుండా ఈలాంటి చేష్టలను చేసేవాళ్ల మాట ఏమిటని ఏ బుద్ధిమంతుడైనా ప్రశ్నిస్తే, నీకేమి తెలుసు ఊరుకోవోయ్ అని బొంకరించి నోరు మూయించేవాళ్లు.

ఇంతలో దేశంలో సినిమాలు అవతరించినాయి. మొదటిరోజులలో వింతగా ఉంటాయని జనం ఎగబడ్డారు. పట్టణాలలో ముందు ప్రవేశించి క్రమంగా పల్లెటూళ్లవరకూ పాకిపోయినది. దేశభాషలలో చిత్రాలు రావటం మొదలైన తరువాత అబాలగోపాలమూ, కలకండచుట్టూ చీమలు మూగినట్లు, సినిమాలచుట్టూ గుమిగూడారు. వెంటనే గమనించారు మన పెద్దలు. చీల్చిచెండాడటానికి కొత్తది దొరికిందికదా అని చంకలు కొట్టి గంతులు వేశారు.

ఎక్కడైనా వింతదొంగతనం జరిగితే సినిమాలే నేర్పిన వన్నారు. ఏ స్త్రీపురుషులైనా కట్టుబాట్లని త్రోసిపుచ్చి స్వేచ్ఛగా ప్రవర్తిస్తే అందుకూ సినిమాలే కారణమన్నారు. ఒకడు ఇంకొకడి గొంతుక కోస్తే అది సినిమాలను చూడడంవల్లనే అన్నారు. ఆడదిగాని మగవాడుగాని ఇంపుగా సింగారించుకుంటే అదుగో సినిమా అన్నారు. కూనిరాగం తీసే సినిమా, గట్టిగా నవ్వితే సినిమా, ఊఁ అంటే సినిమా; ఆఁ అంటే సినిమా; కదిలితే సినిమా; మెదిలితే సినిమా—కళ్లుమూసుకుంటే కంసుడికి శ్రీకృష్ణుడు కనిపించినట్లు, పాపం ఈ పెద్దలకు లోకమంతా సినిమామయంగా గోచరిస్తుంది.

ఆరోగ్యం చెడడానికి హోటలు కాఫీలు, బుద్ధులు చెడడానికి సినిమాఫిలుములు అని ఈ ధీమంతుల వాదం. అయితే వీటిప్రసక్తి ఈ పెద్దమనుషులకు అసలు లేనా అంటే, అది నిజముకాదని! వీలు లేదు. వీరిలో చాలమంది వీటివల్ల ఒకప్పుడు గాకపోతే ఒకప్పుడైనా ఆనందం పొందేవాళ్లే కాని వీటిని మరి ఎందుకు దూషిస్తారూ అంటే, అది పెద్దరికపు లాంఛనం కాబట్టి. అవి పదిమందిని ఆకర్షించినవి కాబట్టి. లోపాలన్నిటిని దేనికో ఒకదానికి ముడిపెట్టాలి కాబట్టి. అంతకంటె వేరే సమాధానం కనబడదు.

తప్పు చేసేవాడు తాను చేసేది తప్పు అని తెలుసుకోలేకపోవటంవల్ల గాదు ఆ విధంగా చేసేది. దేనినైనా చూసినంత మాత్రాన బుద్ధులు మార్చుకుంటారనేమాట వట్టికల్ల. పురాణాలు చదివినవాళ్ళు ఏవిధంగానైనా మారారా? ద్రౌపది చరిత్రను విన్న ఏ స్త్రీ అయినా అయిదుగురు భర్తలను కట్టుకోటానికి ప్రయత్నించిందా? సుభద్రగాథను చదివిన స్త్రీలంతా బావలతో లేచిపోయినారా? భారతం చదివినవాళ్లు ఎవరైనా ధర్మరాజువలె జూదంఆడి భార్యను ఓడిపోయినవాళ్ళు ఉన్నారా? వాలిసుగ్రీవుల వ్యవహారం చదివినవాళ్ళు అందరూ సోదరుణ్ణి చంపి వదినెను కట్టుకున్నారా? గంగ శంతనుల చరిత్ర చదివిన తల్లులందరు పిల్లలను గొంతు నులిమారా? అంతవరకూ ఎందుకు? ఈ ఇంగ్లీషు చదువులను, సినిమా ఫిలుములను తిట్టే పెద్దలందరూ ప్రబంధాలు చదివి లొట్టలు వేసినవాళ్ళేగదా. వీరిలో ఎంతమంది శశాంకుడివలె గురుపత్నిని ఆశించారు? మాయ ప్రవరుడివలె వరూధినులను మోసగించారు? ఈ ప్రబంధాలలో ఉండే పచ్చిశృంగారపు వర్ణనలు ముప్పాతిక కథలలో ఉన్నాయా? చలంగారి కథలలో ఉన్నాయా? కాబట్టి ఈలాంటివాటి వల్ల మనసు మారుతుం దనుకోటం కేవలం పొరబాటు.

సినిమాలలో దొంగతనాలు చూపితే చూపవచ్చు. వీటిని దొంగలైనవాళ్ళు చూసి కొత్తపద్ధతులు నేర్చుకుంటా రనుకుందాం. కాని అదే విషయాలను దొంగలు కానివాళ్లుకూడ చూస్తారు గదా! మా సినప్పుడు ఇలాంటి మోసాలు జరగకుండా ఏవిధంగా జాగ్రతపడవలసినదికూడ వీటివల్లనే తెలుసుకోటంలేదా మరి? నిజంగా ఆలోచిస్తే సినిమాలు చూడనివాళ్లు టోపీపడినట్లు సినిమాచూసేవాళ్ళు పడరు.

సినిమా చిత్రాలలో తాగుడు, జూదాలు, హత్యలు చూపిస్తున్నా రనుకోండి. అయినా ఈ వ్యసనాలవల్ల, ఏ విధంగా సర్వనాశనం అవుతుందో అనే విషయంకూడ ఎట్లా తెలియక పోతుంది? అంగసౌష్ఠవం బాగా వ్యక్తమయేట్లు ఫిలిములలో స్త్రీలను ప్రదర్శించే మాట నిజమే. ప్రణయఘట్టాలకు ప్రాధాన్యత ఇచ్చే మాటా నిజమే. కాని వీటివల్ల అవినీతి ఎట్లా అవతరిస్తుందో దురూహ్యంగా ఉన్నది. అదిగాక పోగా అనేకమంది పామరులు వీటివల్ల వాళ్ల సంసారవిషయాలను విలాసవంతంగా చేసుకోగలుగుతున్నారు. దేవాలయాలమీద, రథాలమీద ఉండే బొమ్మలను చూసి చెడిపోనివాళ్లు సినిమాలను చూసి పాడవుతారంటే నమ్మదగిన విషయం కాదు.

పూర్వం సంగీతాది లలితకళలన్నీ గొప్పఇంటివాళ్లకు తప్ప అందుబాటులో ఉండేవికావు. పాటకచ్చేరీలు, నాటకాలు, భరత నాట్యాలు, ప్రదర్శనాలు—మొదలైనవన్నీ సామాన్యజనానికి దూరంగా ఉండేవి. సారస్వతంలో ఉన్న ఉత్కృష్టగాథలు విద్యావంతులకు తప్ప తెలిసేవిగావు. సినిమాల ధర్మమా అంటూ ఇవన్నీ జనబాహుళ్యానికి అందుబాటులోకి వచ్చినాయి.

నాలుగణాలు పారేసి, జీవితంలోని కష్టాలను కాసేపు మరచిపోయి, హాయిగా ఆనందించటానికి వీలయింది. లల్లాయిపదాలుతప్ప ఎరగని ఆసాములు, వింతవింత వాయిద్యాలతో పాడే సంగీతాన్ని వినగలుగుతున్నారు. ఉన్న గ్రామం తప్ప దేశాలను చూడలేనివాళ్లు భూభాగంలోని విశేషాలన్నీ తెలుసుకోగలుగుతున్నారు. జీవితంలో సంభవించే సంఘటనలు, అవాంతరాలు, మోసాలు, ఆశయాలు, అనుభవాలు అనేకం తెలుసుకోగలుగుతున్నారు. ప్రపంచ జ్ఞానం పెంపొందటానికి సినిమాలవంటి సాధనం జనబాహుళ్యానికి మరొకటి లేదు.

ఏది ఎట్లా ఉన్నా, ఏదో ఒక విషయాన్ని నిర్హేతుకంగాను సంకుచితంగాను ద్వేషించి తూర్పారపట్టడం పెద్దలకు తగిన లక్షణం కాదు. కొత్తవిషయాలకు పరిపెట్టుకోలేకనో తిన్నగా వాటిని అవగతం చేసుకోలేకనో పెద్దతనం చలాయించటానికి ఊరికే ద్వేషించి తూలనాడటం కేవలం సాహసం అనక తప్పదు.

---

కల్పింపకపోయినచో నిష్ప్రయోజనము. లోగడ ప్రభుత్వమువారిచే ఆలోచింపబడి కారణాంతరములచే విరమింపబడిన హాజరు ఉద్యోగి (Attendance Officer) గాని, లేక యితర పేరుతోనైనను ఒక్కొక్క తాలూకాకు, ఒక్కొక్క ప్రత్యేకోద్యోగి, నిర్బంధవిద్యకై నియమింపబడకపోయినచో విధి నిర్వహణము దుర్భరమగుటయేగాక ఫలితము శూన్యమగును. అనుకూలములను కల్పించుటలో, ఒక్కొక్క గుమాస్తాగల ఆఫీసులలో రెండవ గుమాస్తాను నియమించవలయును. ఆఫీసు కరస్పాండెన్సు బాధ్యతగల ప్రతి (Senior D. I.) సీనియరు డిప్యూటీ ఇన్‌స్పెక్టరునకు రెండవ ప్యూను అవసరము. సీనియర్ ఇన్‌స్పెక్టరు హోదా పెరగవలయునన్న, అతని జీతముకూడ, అతనిపై విధింపబడిన బాధ్యతలకు తగినట్లుగా నుండవలెను. తోటితాలూకా ఆఫీసర్లలో తలవంపులు లేక తిరుగుటయేగాక, తాలూకా ముఖ్యపట్టణముగు బస్తీలలో ఆలుబిడ్డలతో జీవించుట కవసరమైన కనీసవేతనమైనను నూరురూపాయిలకు పైబడి యుండవలయును. విద్యాశాఖలోని B. A, B. Ed యోగ్యత గలిగిన తాలూకా ఉద్యోగికి, S. S. L. C. మాత్రమే చదివి స్థానికముగ ఆఫీసులో పనిచేయు సబ్‌రిజిస్ట్రారునకున్న కనీసవేతనమైనను లేకుండచేయుట, నేటి ప్రభుత్వమునకుకూడ, విద్యాశాఖపై గల నిరాదరణను తెలియజేయుచున్నది.

కనుక మద్రాసురాష్ట్రీయ ప్రభుత్వోద్యోగుల జీతముల సవరింపు సందర్భమున విద్యాశాఖకు గల్గిన ఈ అన్యాయమును, వ్యత్యాసమును తొలగించి, సమర్థులైన వ్యక్తులు, విద్యాశాఖకు ఆకర్షింపబడునట్లుగా ఉన్నతమైన వేతనము లను నిర్ణయింపవలయును.

సవరింపబడిన చట్టము ప్రకారము నిర్బంధ విద్యావిధానము సౌలభ్యముగ అమలు జరుగవలయునన్న పై సూచనలను ప్రభుత్వము సానుభూతితో ఆలోచించి అమలుజరుపవలయును. జిల్లా విద్యాశాఖాధికారులుకూడ ఈ నిర్బంధవిద్యావిధాన సమస్యలోని సాధక బాధకములను, ఔదార్యముతోడను సానుభూతితోడను పర్యవేక్షణచేసి, తగిన మార్పులకొరకు సలహాలను విద్యాశాఖా డైరెక్టరుగారికి పంపగలరని ఆశించుచున్నాము. నిర్వహణ శాఖయందు సానుభూతితో సత్వరమైన మార్పులు జరుగనిచో నిరక్షరత్వము త్వరితగతిని మనలను విడువజాలదు. మనదేశమునుండి అవిద్య తొలగిపోనిచో, మనము అధికశ్రమల కోర్చి త్యాగమును చూపి సంపాదించిన స్వాతంత్ర్యము నామమాత్రముగనే నిలచిపోవును. మన జాతీయ ప్రభుత్వములు తలచుకొన్నచో, మనల నావహించిన అవిద్యను 5 లేక 10 సంవత్సరములలోననే తరిమి వేయవచ్చును. కాని అందుకు తగిన ధనసంపత్తిని సమకూర్చుటయందును, సౌకర్యములను కలిగించుటయందును ప్రభుత్వము శ్రద్ధవహించవలయును. ప్రభుత్వము పై విషయములయందు త్వరితముగ మార్పులు గావించినచో, ఉపాధ్యాయ వర్గమును తయారుచేయుట కష్టము కానేరదు.

కేంద్రప్రభుత్వ విద్యామంత్రి అజాద్ నేడిట్టి నిర్మాణ ప్రణాళికనే సూచించుట చాల సంతసింపదగిన విషయము. కేంద్రప్రభుత్వపు అడుగుజాడలలో ఆయా రాష్ట్రీయ ప్రభుత్వములును, అవిద్యా నిర్మూలనకై సత్వరమార్గము నన్వేషించి అకుంఠిత ధైర్యముతో అమలు జరుపవలయును. అవిద్యా నిర్మూలనకు ఏకైక మార్గమైన నిర్బంధ విద్యావిధానమున కవసరమైన ద్రవ్యమును వెంటనే సేకరించి త్వరితగతిని రాష్ట్రమునందంతటను, 5 సంవత్సరములలో విద్యావ్యాప్తిని గావింపవలయును. మనదేశమునుండి ఎంత త్వరగా, అవిద్య తొలగి పోయిన అంత త్వరగా, మన దేశము, ఆరోగ్య, ఆర్థిక, సాంఘిక, పారిశ్రామిక, రాజకీయములయందు అభ్యున్నతిని పొందగలదనుటలో సందేహము లేదు.

---

## దొంగ సొమ్ము

(11వ పేజీ తరువాయి)

"అప్పుడప్పుడు జిహ్వ గారాంచేసే దేకాని దానికి నా మనోనిగ్రహమే మందు. వెంగప్ప ముందర బ్రాందీ తాగాలనే ఉబలాటం, తోటికూలీలముందర నీ పుతేం చూపాలనే వాంఛ కాలచక్రంక్రింద అణగిపోయినాయి.

"ఇట్లా ఖిల్లీకొట్టుతోపాటు మిరాయి లు చేయించి నాభార్య చేతే అమ్మిస్తూండేవాణ్ణి దానిచేయి చల్లనిది; అంచేత అక్కడా వ్యాపారం బాగా వృద్ధిపొందింది.

"సంపాదన ఎక్కువవుతున్నా ఖర్చు మామూలే కనుక ఏడాదిలో వెయ్యిరూపాయల దాకా నిలవచేశాం. వెయ్యిరూపాయిలు కళ్ళచూశాక పెద్ద వ్యాపారం చేయాలనే బుద్ధి పుట్టి మీరు చూస్తున్న చిల్లరకొట్టే నాలుగేళ్ళ క్రింద పెట్టాం.

"భగవంతుడిదయవల్ల మురికికూపంలోంచి బయటపడి మానవుణ్ణయ్యాను." అని చేతు లెత్తి నమస్కారం చేశాడు.


నిష్కల్మషమైన చిరునవ్వులు మాయిద్దరినీ కలిపాయి. "నీ జీవితం చెలియలికట్టలోని చెలమవంటిది" అన్నాను.

ఇంటికి వస్తూన దోవలో ఒక గుంపు కనిపించింది. 'ఏమిటీ సంగతీ' అని అడిగితే ఎవరో ఇద్దరు కుర్రాళ్ళు కొట్టుకుంటున్నా రని తెలిసింది. కారణం—ఒకడికి కడుపునొప్పిగా ఉండి రెండోవాడికి సినిమాటిక్కట్టు తెమ్మని డబ్బిచ్చాడట. రెండోవాడు గుంపులో దూరి మాయమయ్యాడు. మొదటివాడు వెతికితే ఇద్దరూ ఇక్కడ తటస్థపడ్డారు. ఇంకేం;—కొట్టుకుంటున్నారు. గుంపులోకి తొంగిచూశాం. వాడే! నిన్న ప్రొద్దున సుబ్బయ్యకొట్లో డబ్బివ్వకుండా పారిపోయింది వాడే! వాడికేట కడుపునొప్పి వచ్చింది!

సుబ్బయ్య నా కళ్ళల్లోకి చూసి చిరునవ్వు నవ్వాడు.

---

## గాంధిజీ స్మారక చిహ్నంగా తపాలాబిళ్లలు




గాంధి స్మారక తపాలాబిళ్ళలు దాదాపు మూడుకోట్ల బిళ్ళలను ప్రభుత్వము ఆగస్టు 15 వ అమ్మకానికి విడుదల చేస్తుంది.

---

ఉత్తమశైవ మత గ్రంథము
# పండితారాధ్య చరిత్ర
పాల్కురికి సోమనాథకవి
వెల రూ. 5-0-0
ప్యాకింగు, పోస్టేజి రూ. 1-4-0
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టుబాక్సు నెం. 212, మదరాసు 1.